తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
04 అక్టోబర్ 2026



## మత సామరస్యానికి ప్రతీకగా దర్గాలు

- ఘనంగా ముగిసిన ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి





**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 3 (జనంసాక్షి):** మత సామరస్యానికి, కులమతలకు అతీతంగా దర్గాలో ఉర్సు ఉత్సవాలు కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన కవ్వాలి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉర్సు ఉత్సవాలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** దర్గాలు కుల మతాలకు అతీతంగా భక్తులను ఏకం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు దర్గాలో ఉడుసు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు కోన సంతోష్ కుమార్ వివిధ దర్గాల మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ తౌఫిక్‌కు 'భారత్ కళా పురస్కార్'



**ఆత్మకూర్, అక్టోబర్ 3(జనంసాక్షి):** వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మొహమ్మద్ తౌఫిక్ కు ప్రతిష్టాత్మక భారత్ కళా పురస్కార్ - 2026లో బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ అవార్డు లభించింది. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ లో ఎడిట్ పాయింట్ చైర్మన్ ఇప్పలపల్లి రమేష్, ఫోటో టెక్ అభిమన్యు, రాపర్తి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. వివాహ వేడుకల్లో ప్రత్యేకమైన ఫోటోగ్రఫీ నైపుణ్యంతో పాటు నూతన సాంకేతికత వినియోగిస్తూ అత్యుత్తమ చిత్రాలను అందిస్తున్నందుకు ఈ అవార్డును ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు,ఈ సందర్భంగా తౌఫిక్ మాట్లాడుతూ తనను ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులు, మిత్రులు, కస్టమర్లు, టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ఆత్మకూరు మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అభినందనలు తెలిపారు.

## సర్కారు దవఖానకు గర్భిణీల తాకిడి


మిగతా 9లో..

**గద్వాల,అక్టోబర్ 3 (జనంసాక్షి):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణుల తాకిడి అనూహ్యంగా పెరిగింది, మెరుగైన వైద్య సేవలు మరియు ఉచిత సదుపాయాల వల్లే రోగుల సంఖ్య పెరిగినట్లు వైద్య అధికారులు వెల్లడించారు. ప్రసవాలతోపాటు సాధారణ వైద్య పరీక్షల కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఆసుపత్రిలో నాణ్యమైన చికిత్స అందుతుండటమే ఇందుకు కారణమని చెబుతున్నారు. రోగులకు అన్ని రకాల వసతులు కల్పిస్తుండటంతో ప్రభుత్వ దవాఖానాపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడిందని రోగుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ఆసుపత్రిలో గర్భిణులకు అవసరమైన ఉచిత స్కానింగ్, రక్త పరీక్షలు మరియు నాణ్యమైన మందులను సకాలంలో అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన ప్రసూతి వైద్యులు నిరంతరం

## దివ్యాంగులకు పారదర్శకంగా పింఛన్లు అందాలి

### పెద్దపాడు,వామనపల్లి గ్రామాల్లో పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 3 (జనంసాక్షి);** అర్హులైన దివ్యాంగులకు చేయూత పింఛన్లు అందేలా ధ్రువీకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు అతికారులను ఆదేశించారు. ధరూర్ మండలం లోని పెద్దపాడు, వామనపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన దివ్యాంగుల పింఛన్ల ధ్రువీకరణను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లబ్ధిదారుల వివరాలు, ధ్రువపత్రాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క దివ్యాంగుడికీ ఇబ్బంది కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, డేటాను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 3(జనంసాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అక్టోబర్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమా వేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చుపెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలి పారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## గద్వాల డబుల్ బెడ్రూమ్ కాలనీలో నీటి కష్టాలు

- నాలుగు రోజులుగా నీటి సరఫరా బంద్



**గద్వాల, అక్టోబర్ 3(జనంసాక్షి):** గద్వాల మండలం పరమల శివారులోని డబుల్ బెడ్రూమ్ కాలనీలో గత నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి వచ్చే ప్రధాన వాటర్ పైప్‌లైన్లు పగిలిపోవడం, లీకేజీలు ఎక్కువగా ఉండటంతో సరఫరాను నిలిపివేసినట్లు లైన్‌మెన్ తెలిపారు. దీంతో కాలనీలోని 150 కుటుంబాలకు చెందిన సుమారు 600 మంది తాగునీరు లేక అల్లాడుతున్నారు. పంచాయతీ లేదా మున్సిపల్ ట్యాంకర్లు రాకపోవడంతో ప్రైవేటు నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటిని పునరుద్ధరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కోయిలకొండ తహశీల్దార్ కార్యాలయంలో రైతు ఆత్మహత్య

- కోయిలకొండలో పారుపల్లి రైతు లవప్ప మృతి - పోలీసుల దర్యాప్తు



**కోయిలకొండ అక్టోబర్ 03 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండలో విషాద ఘటన చోటుచేసు కుంది. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామానికి చెందిన రైతు లవప్ప తన భూమికి సంబంధించిన సమస్య పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.

**పరిష్కారం కాకపోవడంతో మనస్తాపం...**

రెవెన్యూ రికార్డులకు సంబంధించిన తన భూ సమస్య పరిష్కారం కావడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. కార్యాలయ ఆవరణలో రైతు మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కోయిలకొండ పోలీసులు పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

**పోలీసుల దర్యాప్తు...**

రైతు ఆత్మహత్యకు భూ సమస్యే కారణమా? లేక ఇతర కుటుంబ, ఆర్థిక కారణాలు ఏమైనా ఉన్నాయా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రైతు కుటుంబ సభ్యుల నుంచి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రైతు మృతితో పారుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తహశీల్దార్ కార్యాలయంలోనే రైతు ఇలా చేయడం పట్ల స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.

## రాంపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

- శ్రీ చక్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శిబిరం ప్రారంభం



**నంగునూరు, అక్టోబర్3 (జనంసాక్షి):** రాంపూర్ గ్రామ వాస్తవ్యులు, శ్రీ చక్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సిద్దిపేట చైర్మన్ నారోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్మన్ నారోజు శ్రీనివాస్ చారి, గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ నారోజు అక్షయ్ కుమార్ ఎమ్మెస్ ఆర్తో పెడిక్ పెడిక్, డాక్టర్ ప్రియాంక (గైనకాలజీ), డాక్టర్ శ్రావణ్ కుమార్, సృజన్ కుమార్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శివ సంతోష్ బాబు, సంధ్యారాణి (దంత వైద్యులు) పాల్గొని గ్రామ ప్రజలకు 170 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరం, జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, ఒంటి నొప్పులు, వాంతులు, విరోచనాలు, స్త్రీ సంబంధిత సమస్యలు, పంటి సమస్యలు తదితర జనరల్ సమస్యలకు ఉచితంగా చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాంపల్లి వెంకటేష్, ఎనగందుల భాగ్యలత, ఎనగందుల నర్సవ్వ, మోటం లక్ష్మి, నాయకులు నారాయణమూర్తి, మురళి, శ్రీనివాస్ గౌడ్, బొల్లు తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే జిఎంఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

- వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులకు పరామర్శ..
- మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్-గ్రేషియా..
- 10 లక్షల రూపాయలు ఎక్స్-గ్రేషియా ఇవ్వాలని డిమాండ్..
- మృతులు, క్షతగాత్రులంతా పటాన్చెరు మండలం క్యాసారం గ్రామస్తులు..
- బంధువుల అంత్యక్రియలకు వెళ్తున్న సమయంలో ప్రమాద ఘటన..





**పటాన్చెరు, అక్టోబర్ 3 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రైవేటు బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు. బస్సులో ప్రయాణిస్తున్న వారంతా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని క్యాసారం గ్రామస్తులు. సమాచారం అందిన వెంటనే హుటాహుటిన వికారాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులకు పరామర్శ. మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే కార్పోరేట్ ఆస్పత్రులకు తరలించాలని అధికారులకు సూచన. మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



**ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మీడియాతో మాట్లాడుతూ..** ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ప్రైవేట్ ట్రావెల్ డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగానే ఘటన చోటుచేసుకుందని అన్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరిపించి.. కారకులైన వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం సైతం బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ తీవ్రంగా కలత చెందారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## రేక్సలర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

**కొండపాక, అక్టోబర్ 3 (జనంసాక్షి):** రేక్సలర్ వెల్ఫేర్ ఫౌండేషన్ (NGO) ఆధ్వర్యంలో కొండపాక మండలం వేల్‌కట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూర్గుల మానస-సురేందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సరుకులు అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఫౌండేషన్ సభ్యులకు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని, ఇది పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని కొనియాడారు.

సిద్దిపేట జిల్లా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్వతం కుమారస్వామి మాట్లాడుతూ, ఆర్మీ రిటైర్డ్ అధికారి రంజిత్ సింగ్ రాథోడ్



2024లో ఈ NGOను స్థాపించారని తెలిపారు. ఫౌండేషన్‌లో సభ్యత్వం పొంది, మరో ఇద్దరిని చేర్పించిన వారికి ప్రతి నెలా 25 నుండి 5వ తేదీ మధ్య నిబంధనల ప్రకారం ఉచితంగా/సబ్సిడీపై నిత్యావసరాలు అందుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పర్వతం కుమారస్వామి, సింగపాక రాజు, దొమ్మట రాజేశ్వరరావు, అమ్ముల బాల నరసయ్య, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రేగోడులో బీఎల్ఓలకు బీజేపీ ఘన సన్మానం

- ప్రజాస్వామ్యంలో బీఎల్ఓల సేవలు కీలకం

**రేగోడ్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓలను) శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో, ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల సేవలు అత్యంత కీలకమని కొనియాడారు. ప్రజలకు, ఎన్నికల సంఘానికి మధ్య వీరు వారధిలా పనిచేస్తున్నారని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ, పరిశీలన పారదర్శకంగా జరిగేలా క్షేత్రస్థాయిలో వారు



పడుతున్న శ్రమ అభినందనీయమన్నారు. విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సతీష్ గౌడ్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి లక్కపల్లి రాధాకిషన్, ప్రధాన కార్యదర్శి దత్తు, ప్రశాంత్ రెడ్డి, నాగభూషణంచారి, పలువురు బీఎల్ఓలు, ఆయాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్టోబర్‌లో యుడిఐడి (సదరం) శిబిరాలు

- స్లాట్ నమోదు చేసుకున్న వారికి మాత్రమే హాజరుకు అవకాశం

**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 3 (జనంసాక్షి):** సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 2026 అక్టోబర్ నెలలో యుడిఐడి (సదరం) శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 7, 8, 9, 14, 15, 16, 23, 28, 29, 30 తేదీల్లో ఉదయం 10 గంటలకు శిబిరాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. యుడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ నమోదు చేసుకున్న వారికి ఫోన్ కాల్ లేదా సందేశం ద్వారా సమాచారం అందిస్తామని, అలా సమాచారం అందిన వారు మాత్రమే శిబిరాలకు హాజరు కావాలని సూచించారు. **తప్పనిసరిగా తీసుకురావాల్సిన పత్రాలు:** స్లాట్ నమోదు పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, సంబంధిత వైద్య పరీక్షల నివేదికలు, స్లాట్ నమోదు చేసుకున్నవారు సూచించిన పత్రాలతో నిర్ణీత తేదీన సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి హాజరు కావాలని సూపరింటెండెంట్ కోరారు.

### తిమ్మాయిపల్లిలో
## పోషణ మాసం వేడుకలు



**నంగునూరు, అక్టోబర్ 3 (జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏసీడీపీవో హరిత, అధికారులు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు మరియు కిశోర బాలికలకు సమతుల ఆహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా సంప్రదాయబద్ధంగా శ్రీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, సూపర్వైజర్ రజిత, పాఠశాల హెచ్ఎం, పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు భాగ్య, భాగ్యలక్ష్మి మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## శనగ సాగుకు సబ్సిడీ విత్తనాలు సిద్ధం:
### ఏఓ సంతోష్



**బెజ్జంకి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** బెజ్జంకి మండలంలో యాసంగి-2026 శనగ సాగు కోసం 93 బస్తాల నంద్యాల గ్రామ్ (NBEG-452) రకం విత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి సంతోష్ తెలిపారు. 16 కిలోల బస్తా అసలు ధర rs1,392 కాగా, ప్రభుత్వం rs960 సబ్సిడీ ఇవ్వడంతో రైతులకు rs432లకే లభిస్తుంది. ఆసక్తి ఉన్న రైతులు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డ్‌తో సోమవారం నుండి స్థానిక AEOను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శివ్వంపేటలో మహిళ అదృశ్యం



**శివ్వంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం శభాష్‌పల్లికి చెందిన శ్రీపతి శ్రీలత (34) అదృశ్యమైంది. కుటుంబ కలహాలతో తల్లి ఇంట్లో ఉంటున్న ఆమె, అక్టోబర్ 2న లేఖ రాసిపెట్టి వెళ్లిపోయింది. బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి జోడు లావణ్య ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్‌రెడ్డి శనివారం తెలిపారు.

### కల్హేర్‌లో
## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పరామర్శ



**కల్హేర్, అక్టోబర్ 03 (జనంసాక్షి):** కల్హేర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల నరసింహ గౌడ్ తల్లి, సోదరుడు వరుసగా మరణించడంతో వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సాయిలు, నాయకులు బాలయ్య, హనుమంతు రావు, పండరి, విఠల్, ప్రభుగౌడ్ పాల్గొన్నారు.

## కల్హేర్‌లో హైమాస్ట్ దీపాల ఏర్పాటు - సర్పంచ్ గంగారాం



**కల్హేర్, అక్టోబర్ 03 (జనంసాక్షి):** కల్హేర్ మండల కేంద్రంలో వెలుగులు నింపుతూ సర్పంచ్ కోడి గంగారాం ఆధ్వర్యంలో హైమాస్ట్ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద వీటిని అమర్చడం ద్వారా రాత్రి వేళల్లో నేరాలు, ప్రమాదాలు అరికట్టవచ్చని, ముఖ్యంగా మహిళలకు భద్రత పెరుగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ చొరవను స్థానికులు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్లేపల్లిలో పెన్షన్ల భౌతిక తనిఖీ

- అర్హులందరికీ పెన్షన్ అందేలా చూస్తాం
- సర్పంచ్ బిగుల్లా మోహన్



**బెజ్జంకి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** బెజ్జంకి మండలం కల్లేపల్లిలో సర్పంచ్ బిగుళ్ల మోహన్ ఆధ్వర్యంలో అధికారులు శనివారం ఇంటింటికీ తిరిగి పెన్షన్ల భౌతిక ధృవీకరణ చేపట్టారు. APD శ్రీనివాస్, ఫీూణూ ప్రవీణ్ లబ్ధిదారుల ఆధార్, బ్యాంకు వివరాలను పరిశీలించారు. అర్హులందరికీ పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని, కొత్త పెన్షన్ల మంజూరుకు ఈ తనిఖీలు తప్పనిసరి అని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినీత్ గౌడ్, కార్యదర్శి రాకేష్, అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### నల్లవాగు ప్రాజెక్ట్
## నుంచి కాలువకు నీరు విడుదల



**సిర్గాపూర్ అక్టోబర్ 3 (జనంసాక్షి):** సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్ట్ నుంచి కొలువులో నీటి విడుదల చూస్తున్నట్లు ాజు మల్లేశం, శనివారం తెలిపారు, ప్రాజెక్టు కుడి, ఎడమ, కలువల ద్వారా మొత్తం 146 టిఎంసి క్యూస్కేల్ నీటిని పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. రైతుల వరి, పంట పొలాలకు, కాలువల ద్వారా నీరు అందడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీటిని రైతులు పొదుపుగా ఉపయోగించుకోవాలనీ అధికారులు సూచించారు.

## రేపు మండలస్థాయి ప్రత్యేక సమావేశం

• ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా



కొల్చారం, అక్టోబర్ 03 (జనంసాక్షి): కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు మండల స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా తెలిపారు. సమావేశానికి మండలస్థాయి అధికారులు సంబంధిత రికార్డులతో హాజరు కావాలని ఆమె సూచించారు. అలాగే మండలంలోని గ్రామాల సర్పంచులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్లు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా కోరారు.

## బ్యాడ్మింటన్ పోటీల్లో సంగారెడ్డి పోలీసులకు పతకాలు

• బంగారు, కాంస్య పతకాలు సాధించిన పోలీసు ఎస్పీ అభినందనలు



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి): హైదరాబాద్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన 5వ తెలంగాణ బ్యాడ్మింటన్ పోలీస్ క్రీడా పోటీల్లో సంగారెడ్డి జిల్లా పోలీసులు సత్తా చాటారు. 50 ఏళ్ల పైబడిన విభాగంలో హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సజీవ్ స్వర్ణ పతకం సాధించగా, మహిళల ఓపెన్ డబుల్స్‌లో శ్రావ్య, ధరణి కాంస్య పతకం గెలుచుకున్నారు. విజేతలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ నరేందర్ పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

లింగాల, అక్టోబర్ 3 (జనంసాక్షి): లింగాల మండలం శాయిన్ పేట గ్రామానికి చెందిన కాసిం (40) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మనస్తాపం చెందిన కాసిం పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# గాడి తప్పిన పారిశుద్ధ్యం.. కమ్ముకుంటున్న పొగతో ప్రయాణికులకు నరకం!

• పెద్ద శంకరంపేటలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ
• రోడ్లకు ఇరువైపులా గుట్టలుగా పేరుకుపోతున్న చెత్తాచెదారం
• చెత్తకు నిప్పంటిస్తుండటంతో రహదారిని కమ్మేస్తున్న దట్టమైన పొగ
• పొగ, దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న వాహనదారులు, ప్రయాణికులు
• కళ్లెదుటే జరుగుతున్నా చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు







పెద్ద శంకరంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి): మండల కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. ప్రధాన రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారం కుప్పలు తెప్పలుగా పేరుకుపోతోంది. రోడ్లపైనే చెత్తను పడేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. దీనికి తోడు రోడ్డు పక్కన పేరుకు పోయిన ఆ చెత్తకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు, సిబ్బంది నిప్పంటిస్తుండటంతో దట్టమైన పొగ రోడ్డును కమ్మేస్తోంది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు చెత్త కాలుతున్న దుర్వాసన, మరోవైపు దట్టమైన పొగతో వాహనదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పొగ కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక పంచాయతీ అధికారులు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి రహదారుల వెంట చెత్త పడేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య మెరుగుదలకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేష్



పాపన్నపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి): రాజీవ్ ఆరోగ్య శ్రీ ఉద్యోగ యూనియన్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు హాజరై రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా రెండవ సారి గిరి యాదయ్యను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన అంతోల్లా సురేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా సురేష్ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్యకు, ఆరోగ్య శ్రీ యూనియన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్ ఘటన: ఇద్దరు సిబ్బందికి మెమోలు



కొల్చారం, అక్టోబర్ 03 (జనంసాక్షి): కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్ నిర్లక్ష్యంతో రైతులు విద్యుత్ షాక్‌కు గురైన ఘటనపై అధికారులు చర్యలు చేపట్టారు. విచారణ జరిపి ఆపరేటర్ శ్రీశైలం, అసిస్టెంట్ లైన్‌మెన్ బాల్యలకు మెమోలు జారీ చేసినట్లు ఏఈ అహ్మద్ అలీ తెలిపారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



శివ్వంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి): శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్క 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ లో నెలకొన్న సాంకేతిక కారణాల వల్ల ఈనెల 4 న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో నెలకొన్న అంతరాయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. చిన్నగొట్టి ముక్క విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల త్రీఫేస్ సప్లై ఉండదు, కాబట్టి ఆ సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు విద్యుత్ శాఖ కు సహకరించగలరని ఏఈ కోరారు.

## ఇందిరానగర్‌లో కాంగ్రెస్ నేతల పాలాభిషేకం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





కల్హేర్ మండలం అక్టోబర్ 03 (జనంసాక్షి): కల్హేర్ మండలం ఇందిరానగర్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ సంగన్న అధ్యక్షతన, కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలోనే పేదలకు నిజమైన సంక్షేమం అందుతోందని, స్మార్ట్ కార్డుల ద్వారా పారదర్శకంగా రేషన్ అందడమే కాకుండా అక్రమాలు అరికట్ట వచ్చని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బర్ల మాచేందర్, నాయకులు జ్ఞానేశ్వర్, గోపి, మోతీరాం, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డకు పోషకాహారం అత్యంత కీలకం

• జహీరాబాద్ బస్‌స్టాండ్‌లో తల్లిపాల కేంద్రం ప్రారంభం
• రాచన్న పేటలో ఘనంగా పోషణ్ మాసోత్సవం
• జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి





సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి): గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు సమతుల్య పోషకాహారం, తగిన ఆరోగ్య సంరక్షణ అందించడం ఎంతో ముఖ్యమని సంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి పేర్కొన్నారు. శనివారం జహీరాబాద్ బస్‌స్టాండ్‌లో బాలింతలు తమ శిశువులకు సురక్షితమైన వాతావరణంలో పాలు అందించేందుకు ఏర్పాటు చేసిన 'తల్లిపాల కేంద్రాన్ని' మున్సిపల్ చైర్మన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాల ప్రాధాన్యతను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం రాచన్నపేటలోని గౌరీ ప్యాలెస్‌లో నిర్వహించిన 'పోషణ్ మాసోత్సవం' వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**పోషణ్ మాసోత్సవంలో ముఖ్యాంశాలు:**

**తొలి 1,000 రోజులు కీలకం:** శిశువు జీవితంలో మొదటి వెయ్యి రోజులు ఆరోగ్యకర భవిష్యత్తుకు పునాది అని, ఈ సమయంలో తల్లి, బిడ్డలకు పోషకాహారం అందించాలని సూచించారు.

**స్థానిక ఆహార ధాన్యాలు:** రోజువారీ ఆహారంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు మరియు చిరుధాన్యాలను (మిల్లెట్స్) భాగం చేసుకోవాలని కోరారు.

**పోషకాహార ప్రదర్శన:** ప్రదర్శనలో ఉంచిన వివిధ పోషకాహార పదార్థాలను పరిశీలించి, వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోషణ్ మాసోత్సవంపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో CDPO సుశీల, జహీరాబాద్ తహసీల్దార్ దశరథ్, జిల్లా సమన్వయకర్త పల్లవి, సెక్టార్ పర్యవేక్షకులు, ICDS సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దాం: డాక్టర్ ఆంజనేయ గౌడ్



గద్వాల, అక్టోబర్ 3 (జనంసాక్షి): గద్వాల లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తుచేశారు. పట్టభద్రులను సమన్వయం చేసుకుంటూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు, బీఎస్ కేశవ్ పాల్గొన్నారు.

# దిగ్వాల్‌లో భూగర్భ జలాల అక్రమ తోడకంపై ఆందోళన

- **భూగర్భ జలాలను తోడి ట్యాంకర్ల ద్వారా తరలింపు**
- **పంచాయతీ, గ్రౌండ్‌వాటర్ అనుమతులపై స్పష్టత కరువు**
- **భూగర్భ జలాల పరిరక్షణకు అధికారుల తనిఖీలు అవసరం**



**కోహీర్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ పరిధిలో భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడి ట్యాంకర్ల ద్వారా వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గ్రామంలో నీటి అవసరాలు పెరుగుతున్న సమయంలో కొందరు వ్యక్తులు వ్యాపార ప్రయోజనాల కోసం పెద్ద మొత్తంలో నీటిని తోడుతున్నారని, దీనికి సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు (NOC) ఉన్నాయో లేదో స్పష్టత లేదని గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతులపై సందేహాలు - 'వాల్టా' చట్టం అమలు ఏది?**

భూగర్భ జలాలను వాణిజ్య అవసరాలకు వినియోగించేటప్పుడు ప్రభుత్వ నిబంధనలతో పాటు బల్క్ వాటర్ సరఫరా కోసం భూగర్భ జలాల శాఖ నుండి 'ఎన్‌ఓసి' పొందడం తప్పనిసరి. తెలంగాణలో భూగర్భ జలాల పరిరక్షణకు 'వాల్టా' (WALTA) చట్టం అమలులో ఉంది. దిగ్వాల్‌లో నీటిని తోడుతున్న ప్రాంతాల్లో అసలు బోరు అనుమతులు ఉన్నాయా, రోజుకు ఎంత పరిమాణంలో నీటిని వెలికితీసి ఎక్కడెక్కడికి తరలిస్తున్నారనే వివరాలపై స్పష్టత కరువైంది.

**నీటి కొరతపై గ్రామస్థుల భయం...**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తాగునీరు, వ్యవసాయం, పశువుల అవసరాలకు భూగర్భ జలాలపైనే ఆధారపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిరంతరం వ్యాపార అవసరాలకు నీటిని తోడేస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో తీవ్ర నీటి కొరతకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.



**అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టాలి...**

దిగ్వాల్ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్న ప్రాంతాలను రెవెన్యూ, పంచాయతీ, భూగర్భ జలాల శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అనుమతులు లేకుండా అక్రమంగా నీటిని తోడుతుంటే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు ఉంటే ఆ వివరాలను బహిర్గతం చేసి ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు. భూగర్భ జలాలు ప్రజల ఉమ్మడి సహజ వనరు అని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మునిపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా 16వసారి సతీష్ కుమార్

- **నియామక పత్రం అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహా**





**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి):** మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పిల్లోడి గ్రామానికి చెందిన లింగన్న గారి సతీష్ కుమార్ వరుసగా 16వసారి నియమితులయ్యారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, 16 ఏళ్లుగా మండల అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేస్తున్నారు. సతీష్ కుమార్ సేవలను గుర్తించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

**ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ...**

తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో మునిపల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

**ఆందోల్ నియోజకవర్గంలో నూతన మండల అధ్యక్షుల నియామకం:**

మంత్రి దామోదర రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు నూతన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆందోల్:** గంగాధర్ అశోక్
**మునిపల్లి:** లింగన్న గారి సతీష్ కుమార్
**చౌటకూర్:** బోడపట్ల గణేష్
**పుల్కల్:** మల్లంగారి దుర్గా రెడ్డి
**రాయకోడ్:** పట్లోళ్ల కేదారినాథ్
**వట్పల్లి:** వజినాల విశ్వాస్
**ఆందోల్-జోగిపేట్ (పట్టణం):** డి.జి. వెంకటేశం

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

## మెదక్ డిపోలో
# టీజీఆర్టీసీ యూనియన్ ప్రచారం ప్రారంభం



**మెదక్ టౌన్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** TGSRTC గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ డిపోలో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (INTUC) ప్రచార శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కాసుగు రాధికా భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ హాజరై యూనియన్‌కు మద్దతు తెలిపారు. అక్టోబర్ 9న జరిగే ఎన్నికల్లో మెదక్ డిపోలోని 244 మంది ఓటర్లు 'బాణం' గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మేడి రాధాకిషన్ రావు (MRK రావు) మాట్లాడుతూ, ఉద్యోగ భద్రత, పనిభారం తగ్గింపు, సమాన పనికి సమాన వేతనం వంటి సమస్యల పరిష్కారానికి అశ్వత్థామరెడ్డి నాయకత్వంలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ అధ్యక్షుడు పడిగ నర్సింహులు, కార్యదర్శి జె.సంగమేశ్వర్, స్థానిక నాయకులు, 100 మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

# సంతోషిమాత ఆలయంపై దాడిని ఖండించిన భాజపా

**న్యాల్‌కల్, అక్టోబర్ 03 (జనంసాక్షి):** దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషిమాత ఆలయంపై దాడిని నిరసిస్తూ న్యాల్‌కల్ మండల భాజపా అధ్యక్షుడు గంగ్వార్ మల్లేష్ ఆధ్వర్యంలో గంగువార్ కూడలి వద్ద శనివారం నిరసన తెలిపారు. ఆలయంపై దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, భక్తులకు, అర్చకులకు తగిన రక్షణ కల్పించాలని, ఆలయాలపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## వనపర్తిలో ఉత్సాహంగా
# జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలు రెండో రోజు శనివారం ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న జిల్లా కలెక్టర్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. టోర్నమెంట్‌లో తొలిరోజు డబుల్స్ విభాగంలో పోటీలు నిర్వహించగా, రెండో రోజు శనివారం సింగిల్స్ విభాగంలో మ్యాచ్‌లు జరిగాయి. సింగిల్స్ పోటీల్లో మొత్తం 40 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు హోరాహోరీగా తలపడటంతో బ్యాడ్మింటన్ కోర్టులు సందడిగా మారాయి. జిల్లాలోని క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు యువ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహణ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# చాకరిమెట్లలో ప్రముఖుల పూజలు



**శివ్వంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్క పరిధిలోని చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, అభిషేకాలు, చందన పూజలు మరియు ఆకుపూజలు నిర్వహించారు. అనంతరం రామాలయం, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి దేవాదత్తు శర్మ, అర్చకులు దేవి ప్రసాద్ శర్మ, ప్రభురాజ శర్మ, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## రాయితీపై శనగ
# విత్తనాల పంపిణీ: ఏడీఏ వైజ్యనాథ్



**న్యాల్‌కల్, అక్టోబర్ 03 (జనంసాక్షి):** ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తక్కువ నీటితో పండే పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీపై శనగ విత్తనాలు అందజేస్తోందని జహీరాబాద్ ఏడీఏ డాక్టర్ వైజ్యనాథ్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం న్యాల్‌కల్ రైతువేదికలో 'రైతు నేస్తం' కింద 350 శనగ బస్తాలను (25 కేజీలు) బస్తాకు rs1500 సబ్సిడీ ధరతో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ అభినాష్ వర్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, స్థానిక సొసైటీ చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్
# పథకంపై బీజేపీ నేత చిల్ల సుదర్శన్ హర్షం




**తాడూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకంతో ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకుని ఉచిత విద్యుత్ పొందవచ్చని తాడూర్ బీజేపీ మండల అధ్యక్షుడు చిల్ల సుదర్శన్ తెలిపారు. దీనివల్ల కరెంట్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. అర్హులు అక్టోబర్ 2 నుండి 4 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించిన ఆయన, ఈ పథకాన్ని అందించిన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యం: పద్మా యాదవ్



**బిజినేపల్లి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** కుటుంబంలోని మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్ అన్నారు. బిజినేపల్లి మండల కేంద్రంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లను సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ హయాంలో 'సక్షమ్ అంగన్‌వాడీ & పోషణ్ 2.0' ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ శర్మ, సునీత, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### కిస్తారెడ్డిపేట్, పటేల్‌గూడలో

# సీసీ రోడ్లు మంజూరు చేయాలి

**జోనల్ కమిషనర్‌కు అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి వినతి**



**అమీన్పూర్, అక్టోబర్ 03 (జనంసాక్షి):** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిస్తారెడ్డిపేట్, పటేల్‌గూడ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రోడ్లు వేయాలని అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పలు ప్రాంతాల్లో అవసరమైన సీసీ రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందడంతో పాటు రాకపోకలు సురక్షితంగా సాగుతాయని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత రోడ్లకు త్వరితగతిన అనుమతులు, నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలన్నారు. జోనల్ కమిషనర్ ను కలిసిన వారిలో శీను ,శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, సాయిలు, రమేష్, సురేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రైతు లావప్ప మృతి ఘటనపై కోయిల్‌కొండ తహశీల్దార్ వివరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 03(జనంసాక్షి):** కోయిల్‌కొండ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పార్వల్లి గ్రామానికి చెందిన రైతు పసుల లావప్ప (50) చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటనపై తహశీల్దార్ జి. దీపకరావు వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం సమాచారం అందగానే పోలీసులు, ఉన్నతాధికారులకు తెలియజేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

**కుటుంబ వివాదాలు - విచారణ వివరాలు:**

**భూ వివాదం:** పార్వల్లి శివారులోని సర్వే నంబర్ 211 భూమికి సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య కొంతకాలంగా తగవులు జరుగుతున్నట్లు మృతుడి కుమారుడు పసుల కురుమూర్తి పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు.

**బెదిరింపులు:** కొందరు వ్యక్తులు తమ భూమిలోకి ప్రవేశించి పంటను నాశనం చేస్తూ, హద్దు రాళ్లను తొలగిస్తూ తండ్రిపై దాడికి పాల్పడి బెదిరించారని కుమారుడు ఆరోపించారు.

**సూసైడ్ నోట్:** మృతుడు రాసిన సూసైడ్ నోట్‌లో ఉన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.



**రెవెన్యూ రికార్డులపై స్పష్టత:**

సర్వే నంబర్ 211 రికార్డులను పరిశీలించగా, 1954-55 ఖస్రా పహాణీ ప్రకారం 18.39 ఎకరాల పట్టా భూమి ఉండగా, క్షేత్రస్థాయి పరిశీలనలో 17.39 ఎకరాలు ఉందని తహశీల్దార్ తెలిపారు. అయితే ఈ భూమికి సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య భౌతిక స్వాధీన వివాదం ఉందే తప్ప, ఈ భూమితో మృతుడికి ఎటువంటి సంబంధం లేదని తహశీల్దార్ స్పష్టం చేశారు. మృతునికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని తహశీల్దార్ తెలిపారు. సూసైడ్ నోట్, పోస్టుమార్టం నివేదిక మరియు పోలీసుల దర్యాప్తు నివేదిక ఆధారంగా బాధ్యులపై తదుపరి చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# అంతారంలో రీసర్వే నోటీసుల పంపిణీ

- **రైతుల అభ్యంతరాల స్వీకరణకు అవకాశం**



**కొడిపల్లి, అక్టోబర్ 03, (జనంసాక్షి):** కొడిపల్లి మండలం అంతారం రెవెన్యూ గ్రామంలో భూముల రీసర్వే ప్రక్రియ పూర్తయిందని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. రీసర్వేలో నమోదు చేసిన భూముల వివరాల ఆధారంగా శనివారం గ్రామంలో రైతులకు నోటీసులు జారీ చేసి పంపిణీ చేశారు.

**రీసర్వే ముఖ్యాంశాలు & వివరాలు:**

**మొత్తం విస్తీర్ణం:** అంతారం రెవెన్యూ గ్రామం మొత్తం 869 ఎకరాల 22 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.

**ల్యాండ్ పార్సిల్స్:** రీసర్వే ప్రక్రియ ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం లెక్కించి మొత్తం 1,028 ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (ఎల్‌పీఎంలు) మరియు రైతుల వివరాల ను పారదర్శకంగా నమోదు చేశారు.

**అభ్యంతరాల నమోదుకు అవకాశం:**

నోటీసులు అందుకున్న రైతులు తమ భూముల విస్తీర్ణం, హద్దులు మరియు ఎల్‌పీఎం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత విధానంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతుల నుంచి వచ్చే వినతులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం రికార్డులను సరిచేస్తారని తహసీల్దార్ తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ఉండేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు స్పష్టం చేశారు.

ఈ నోటీసుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కుమ్మరి చిన్న యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాశం గౌడ్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా ఉర్సు ఉత్సవాలు: మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి



**ఊర్కొండ అక్టోబర్ 03 (జనంసాక్షి);** ఊర్కొండ మండల కేంద్రంలోని గేట్ బస్టాండ్ సమీపంలో ఉన్న హజరత్ ఖాజా యూసఫ్ ఉద్దీన్ ఛిస్తి మిర్జాయి ఖలందరి దర్గా 77వ వార్షిక ఉర్సు షరీఫ్ ఉత్సవాలు 3 రోజులపాటు ఘనంగా నిర్వహించారు.వేడుకలు శనివారం రోజు ముగిసాయి.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దర్గా నిర్వాహకులకు, భక్తులకు ఉర్సు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఉర్సు షరీఫ్ నిర్వాహకులు దర్గా పీఠాధిపతి ఖాజా సయ్యద్ షా షర్ఫుద్దీన్ ఛిష్తికలందరి ఆధ్వర్యంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని, స్థానిక సర్పంచ్ ను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఈ నెలలో జరగనున్న శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ రమావత్ వాల్యానాయక్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ముడా డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఊర్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమి పునరుద్ధరణ

- **కొండపాక తహసీల్దార్‌కు గ్రామస్తుల ధన్యవాదాలు**



**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 03 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడి, తిరిగి స్వాధీనం చేసుకున్న కొండపాక తహసీల్దార్‌కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొండపాక మండల కేంద్రంలోని సర్వే నెంబర్లు 731, 733 లలో ఉన్న 2 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమి గతంలో కొంత మంది రాజకీయ అండదండలతో కబ్జాకు గురైంది. ఈ భూమిని గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా మార్చేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చదును చేసే పనులు ప్రారంభించగా, కొందరు వ్యక్తులు ఆ పనులను అడ్డుకున్నారు. ఈ విషయంపై గ్రామస్తులు వెంటనే తహసీల్దార్‌కి ఫిర్యాదు చేయగా, ఆయన త్వరితగతిన స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. సదరు స్థలాన్ని ప్రభుత్వ భూమిగా నిర్ధారించి, అక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించడానికి లేదా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు అని గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడి గ్రామాభివృద్ధికి సహకరించిన తహసీల్దార్ సమయస్ఫూర్తికి, తక్షణ చర్యలకు కొండపాక గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిధుల లెక్కలు గ్రామసభలో వెల్లడించాలి

**లెక్కలు చెప్పకపోతే తదుపరి కార్యాచరణ చేపడతాం: బీజేపీ మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్**



**కొల్చారం, అక్టోబర్ 03 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి లెక్కలను రాబోయే గ్రామసభలో ప్రజల ముందు వెల్లడించాలని బీజేపీ కొల్చారం మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ డిమాండ్ చేశారు. కొల్చారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసు నరసింహులు సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై వివరాలు కోరిన నేపథ్యంలో ఆయనకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఘనపూర్ హరీష్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు, వాటి ద్వారా చేపట్టిన పనులు, ఖర్చుల వివరాలను గ్రామసభలో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. నిధుల వినియోగంపై లెక్కలు వెల్లడించకపోతే తదుపరి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.

జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసు నరసింహులను కించపరిచే నంత మాత్రాన ఆయన విలువ ఏమాత్రం తగ్గదని హరీష్ అన్నారు. ఆయనకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భూమా గౌడ్, గొల్ల కొమురయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, సాదుల స్వప్న ఉషయ్య, యువమోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయమే భవిష్యత్తును నిర్ణయిస్తుంది

**విద్యార్థులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సూచన**



**ఆత్మకూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** రాజకీయమే భవిష్యత్తును నిర్ణయిస్తుందని విద్యార్థులతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు, మండలంలోని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన "Political power is the master key" సిద్ధాంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న Gen Z ఉద్యమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని, యువత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించాలని, ప్రభుత్వాల పనితీరును ప్రశ్నించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు.

# డాక్టర్ వెన్న ఈశ్వరప్ప జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు



**మహమ్మదాబాద్,అక్టోబర్ 03 (జనంసాక్షి):** బీజేపీ రాష్ట్ర నాయకుడు, సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప జన్మదిన వేడుకలను శనివారం మహమ్మదాబాద్‌లోని పల్లవి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు నరసింహ, విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వేడుకల్లో భాగంగా వెన్నచేడు శివాలయంలో పూజలు, అనంతరం భారీ వాహన ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కేక్ కటింగ్ ఉండనున్నాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరు కానున్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ గురుపీఠంలో రజిత రెడ్డి పూజలు



**శివ్వంపేట, అక్టోబర్ 3 (జనంసాక్షి):** హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి అన్నారు. గూడూరు శ్రీ గురుపీఠంలోని దత్తాత్రేయస్వామి, సాయిబాబా దేవాలయాల్లో కుటుంబ సమేతంగా రుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించారు. అర్చకులు నటరాజ్ శర్మ వారికి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ వ్యవసాయ విస్తీర్ణాధికారికి ఘన సన్మానం



**న్యాల్‌కల్, అక్టోబర్ 03 (జనంసాక్షి):**
జహీరాబాద్ వ్యవసాయ విస్తీర్ణాధికారి (ఏడిఏ)గా నూతనంగా విధుల్లో చేరిన డాక్టర్ వైజ్యనాథ్ ను ఘనంగా సన్మానించారు. శనివారం న్యాల్ కల్ లోని రైతు వేదికలో స్థానిక డీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రం డీలర్ పడకండి వెంకట్, రైతు శ్రీనివాస్ లు ఘనస్వాగతం పలికి సత్కరించారు. మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ, న్యాల్‌కల్ క్లస్టర్ ఏఈఓ కావ్యలను సన్మానించారు. గతకొన్ని సంవత్సరాలుగా జహీరాబాద్ వ్యవసాయ విస్తీర్ణాధికారిగా విధులు నిర్వహించిన బిక్షపతి ఇటీవల బదిలీ అయ్యారు.

## రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో భద్రత, వసతులకు ప్రాధాన్యత: కలెక్టర్ ప్రతీక్ జైన్

- **పౌష్టికాహారం, తాగునీరు, మౌలిక వసతుల కల్పనపై దృష్టి**
- **మరమ్మతుల అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలి**



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ సంక్షేమ గురుకులాల ప్రిన్సిపాళ్లు, జిల్లా సమన్వయకర్తలు మరియు అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...** విద్యార్థులు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకునేలా ప్రిన్సిపాళ్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం మరియు సురక్షితమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు.



**వసతి గృహాల్లో సౌకర్యాలు - మరమ్మతుల అంచనాలు:**

1. వసతి గృహాల్లో తగిన గాలి, వెలుతురు, విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలి.
2. మరుగుదొడ్లు, స్నానపు గదులకు సరైన నీటి సరఫరా ఉండాలి. ముఖ్యంగా బాలికల హాస్టళ్లలో తలుపులు, భద్రతా వసతులు తప్పనిసరిగా ఉండాలి.
3. రాత్రి వేళల్లో విద్యార్థుల భద్రత కోసం పాఠశాలల ప్రాంగణాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలి.
4. విద్యాసంస్థల్లో అవసరమైన మరమ్మతులు, అదనపు వసతులకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలను అధికారులు వెంటనే సమర్పించాలి.

ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయకర్తలు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఘనంగా ఆరుద్రాష్టమి వ్రతం

- **వ్రత క్రతువుకు హాజరైన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి**
- **2700 మంది మహిళలతో సామూహిక వ్రతం**

**సంగారెడ్డి, అక్టోబర్ 03 (జనంసాక్షి):**
సంగారెడ్డి మండలం ఫసల్‌వాడిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో ఆరుద్రాష్టమి వ్రత క్రతువు కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. అరుద్రాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు



అందజేశారు. 2700 మంది మహిళలతో సామూహిక ఆరుద్రాష్టమి వ్రతాన్ని నిర్వహించారు. నిర్మలా జగ్గారెడ్డి సైతం ఈ వ్రతంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆరుద్రాష్టమి మహత్యం, అమ్మవారి విశిష్టత, పూజా విధానాలను నిర్వాహకులు భక్తులకు వివరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన



ప్రత్యేక పూజలతో ఫసల్‌వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగేరి శ్రీహరి, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లకు 12 ఏళ్లు

- **కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి అక్టోబర్ 03 (జనంసాక్షి):**
కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశ పెట్టి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సంగా రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిచ్చేందుకు కేసీఆర్ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఈ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. గత 12 ఏళ్లలో ఈ పథకాల ద్వారా 16.78 లక్షల పేద కుటుంబాలు లబ్ధి పొందాయని తెలిపారు. కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తు...**

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్‌పై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కల్యాణలక్ష్మి,




షాదీ ముబారక్‌లతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్, ఆ తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రస్తుత రాష్ట్ర పాలన విధ్వంసానికి తొలిమెట్టుగా మారిందని, రేవంత్ సర్కార్ తీవ్ర వైఫల్యం చెందిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మళ్లీ కేసీఆర్‌తోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, ఎస్కే రషీద్, మల్ల గౌడ్, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖలీల్ పూర్ గ్రామస్తులకు తీరిన దాహార్తి..?

**బోరుబావి నుండి 4.05 ఇంచుల మేరకు పుష్కలంగా నీరు**





**న్యాల్‌కల్, అక్టోబర్ 03 (జనంసాక్షి):**
తీవ్ర వర్షాభావం, అడుగంటిన భూగర్భ జలాలు, తరచుగా విద్యుత్ కోతలు, అరకొరగా మిషన్ భగీరథ నీటి సరఫరా, తదితర సమస్యలతో మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామానికి చెందిన కాలనీ వాసులు గత కొంతకాలంగా తీవ్రమైన త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. ఎద్దడి నివారణకు గ్రామ సర్పంచ్ బి.వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఉప సర్పంచ్ దేవదాస్, వార్డు సభ్యులు, తదితరులు త్రాగునీటి సమస్యను తీర్చేందుకు ఇటీవల సమీక్షించారు. గ్రామ పంచాయతీ నిధులతో.. శనివారం బిసి కాలనీలో బోర్ బావిని తవ్వించారు. దాదాపు 420 ఫీట్ల మేరకు తవ్వడంతో..100 ఫీట్ల మేరకు తవ్వడంతో నీరు వచ్చి చేరింది. దాదాపు 420 ఫీట్ల మేరుకు తవ్వడంతో.. 4.05 ఇంచుల సర్పంచ్, కార్యదర్శిలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, తుక్కన్న, అశోక్, గోపాల్, అంజన్న, రవి, కాజా, సంగన్న, శేకన్న, జనార్ధన్, రాజు, గణేష్, రాజేంద్ర, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళను హతమార్చి దహనం చేసిన ఆనంద్!



**కుల్కచర్ల,అక్టోబర్ 03 (జనంసాక్షి):** కుల్కచర్ల మండలం చెల్లాపూర్‌కు చెందిన అమృతమ్మ (34) హత్యకు గురైంది. సెప్టెంబర్ 18న అదృశ్యమైన ఆమెను, ఆర్థిక వివాదాల కారణంతో మంగలి ఆనంద్ అనే వ్యక్తి బైక్‌పై తీసుకెళ్లి గండీడు మండలం వెన్నచేడు చెరువు కట్ట వద్ద దారుణంగా హత్య చేసి దహనం చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.
ఆనంద్‌ను అదుపులోకి తీసుకుని అవశేషాల కోసం గాలిస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ఆర్ఎంపీ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్‌కు బాధిత తండ్రి ఫిర్యాదు

- **విచారణకు డీఎంహెచ్ఓకు ఆదేశాలు**

**మల్దకల్,అక్టోబర్ 3 (జనంసాక్షి):**
ఆరేళ్ల బాలుడి మృతికి కారణమైన ఆర్ఎంపీ వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బోయ ఎల్లప్ప జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు వినతిపత్రం సమర్పించారు.

**ఫిర్యాదులోని వివరాల ప్రకారం...**

సెప్టెంబర్ 4న తన కుమారుడు నానికి జ్వరం రావడంతో గ్రామానికి చెందిన ఆర్ఎంపీ మహేందర్ గౌడ్‌ను సంప్రదించారు. రక్త పరీక్షా నివేదికలు ఇవ్వకుండానే మలేరియా, టైఫాయిడ్ అని చెప్పిన ఆర్ఎంపీ, బాలుడికి బాటిల్ ఎక్కించి రెండు ఇంజెక్షన్లు ఇచ్చారు. ఇంటికి తీసుకెళ్లిన కొద్దిసేపటికే బాలుడు వాంతులు చేసుకోవడంతో



మెరుగైన వైద్యం కోసం గద్వాల, అనంతరం కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సెప్టెంబర్ 6న బాలుడు మృతి చెందాడు.
గతంలోనూ ఈ ఆర్ఎంపీ చికిత్స వల్ల గ్రామంలో మరణాలు సంభవించాయని, ఇప్పుడు ఈ విషయమై నిలదీస్తుంటే ఆర్ఎంపీ, ఆయన సోదరుడు బెదిరింపులకు దిగుతున్నారని ఎల్లప్ప ఆరోపించారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ని ఆదేశించారు. డీఎంహెచ్ఓ విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## నిజాంపేట్ మండలంలో
# 2,600 ఇంకుడు గుంతల లక్ష్యం



**నిజాంపేట్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 2,600 ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ నెల 25లోగా పనులు ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇప్పటి వరకు 109 పనులకు మాత్రమే మంజూరు లభించిందని, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే ఈ పనుల ప్రతిపాదనలను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## ఆపదలో ఉన్నవారికి
# అండగా జర్పుల భాస్కర్ నాయక్



**బాలానగర్, అక్టోబర్ 3(జనంసాక్షి):** బాలానగర్ మండలం రాంజీ తండాకు చెందిన బద్య నాయక్ షుగర్ వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న ప్రజాసేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ స్పందించారు. బాధిత కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి వైద్య ఖర్చులు తగ్గించాలని కోరారు. భాస్కర్ నాయక్ సేవలను స్థానికులు కొనియాడగా, బాధితుడి కుటుంబ సభ్యులు, రాంజీ తండా యువసైన్యం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాము నాయక్, జయరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు: రావుల నారాయణరెడ్డి

- **సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా గోపి**



**వీపనగండ్ల, అక్టోబర్ 4(జనంసాక్షి):** వీపనగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అనుబంధ విభాగాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా బస్వరాజు గౌడ్, ఎస్సీ సెల్ నారాయణ (నాగముణి), ఎస్టీ సెల్ గోపాల్ నాయక్, మైనార్టీ సెల్ అఖిల్ పాషా, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా గోపి నియమితులయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# తుపాకీతో బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన సుంకరి ఆంజనేయులును తుపాకీతో బెదిరించిన గట్టు చిన్న తిమ్మప్పపై ఖిల్లా ఘనపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.

**ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం..** వ్యవసాయం, భూమికి సంబంధించిన డబ్బుల విషయమై ఆంజనేయులు అఖ్యారి వెంకటేష్ ఇంటి సమీపానికి వెళ్లాడు. అక్కడ గద్వాల్‌కు చెందిన గట్టు చిన్న తిమ్మప్ప భూమి విక్రయానికి సంబంధించిన విషయమై ఆంజనేయులుతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో తిమ్మప్ప ఆంజనేయులును దూషిస్తూ అడ్డగించి చంపుతానని బెదిరించాడు. అనంతరం తుపాకీని బయటకు తీసి ఆకాశం వైపు చూపించినట్లు ఆంజనేయులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో భయపడిన ఆంజనేయులు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తర్వాత తిమ్మప్ప ఆంజనేయులకు ఫోన్ చేసి ఇంటికి రావాలని, తన సంగతి చూస్తానంటూ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గట్టు చిన్న తిమ్మప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# మంగంపేట్ తండాలో విషాదం

- **బీఆర్ఎస్ నేతకు మాజీ ఎమ్మెల్యే నివాళి**



**మహమ్మదాబాద్,అక్టోబర్ 03 (జనంసాక్షి):** మహమ్మదాబాద్ మండలంలోని మంగంపేట్ తండాకు చెందిన బీఆర్ఎస్ నేత అకాల మరణం చెందడంతో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి శనివారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, మాజీ సర్పంచులు వెంకట్రాంరెడ్డి, రాజేశ్వర్, గీత, పాండుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల
# కేంద్రంలో CMRF చెక్కు అందజేత



**శ్రీరంగాపూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన గుంపన్ పల్లి ఎల్లమ్మకు మంజూరైన రూ.90,000 సీఎంఆర్ఎఫ్ (CMRF) చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సెక్రటరీ రెడ్డిచర్ల శ్రీహరి రాజు, మండల అధ్యక్షుడు విష్ణు ముదిరాజ్, టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య మరియు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా దువ్వాసి రామస్వామి



**వెల్దండ, అక్టోబర్ 03 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన దువ్వాసి రామస్వామి నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ బీజేపీ దళిత మోర్చ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు బీజేపీ అధ్యక్షులు వేముల నరేందర్ రావు,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్యలకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాయికోడ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేదార్‌నాథ్ పాటిల్

- **అభినందించిన మంత్రి దామోదర్**



**రాయికోడు, అక్టోబర్ 3 (జనంసాక్షి):** రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ పి. కేదార్‌నాథ్ పాటిల్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, ఎంపీటీసీగా, సర్పంచ్‌గా పనిచేసిన కేదార్‌నాథ్.. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌కు సేవలు అందిస్తున్నారు.

నియామకం అనంతరం ఆయన సంగారెడ్డిలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహను కలవగా, మంత్రి ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి దామోదర రాజనర్సింహకు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మాజీ మండల అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు తదితరులకు కేదార్‌నాథ్ పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

# రోకలి బండతో భార్యను హతమార్చిన భర్త?

- **ధరూర్ మండలం ఓబులోనిపల్లిలో దారుణ ఘటన**



**ధరూర్, (జనంసాక్షి):** జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జమ్ములమ్మ అనే మహిళను ఆమె భర్త గోపి రోకలి బండతో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు, భార్యాభర్తల మధ్య నెలకొన్న కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే హత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. జమ్ములమ్మ మృతికి గల అసలు కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికానున్నాయి.

# జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుండి తొలగించాలి: సీపీఎం



**సంగారెడ్డి, అక్టోబర్ 03 (జనంసాక్షి):** చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుండి తొలగించి, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి సుందరయ్య భవన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించి, ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను బిజెపి కమిషన్‌గా మార్చిందని విమర్శించారు. ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, అర్హులైన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించాలని, యువతపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. మల్లేశం, కే. రాజయ్య, జి. సాయిలు, ఎం. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# 210 మందికి పైగా విద్యార్థులు.. రెండు తరగతి గదులే!

- **వనపర్తి వల్లభ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరత**
- **బీజేపీ రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి**

వనపర్తి బ్యూరో అక్టోబర్3 జనంసాక్షి

వనపర్తి పట్టణంలోని వల్లభ్‌నగర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తీవ్రమైన మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అల్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

**పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలు:**

**తరగతి గదుల కొరత:** పాఠశాలలో 210 మందికి పైగా విద్యార్థులు ఉన్నప్పటికీ కేవలం రెండు తరగతి గదులే అందుబాటులో ఉన్నాయి. ఫలితంగా స్థలం లేక 50 మందికి పైగా విద్యార్థులకు కొత్త అడ్మిషన్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.

**భోజన, కిచెన్ వసతులు లేవు:** సరైన కిచెన్ షెడ్ లేక మధ్యాహ్న భోజన తయారీ కష్టంగా మారింది. అలాగే డైనింగ్ హాల్ లేకపోవడంతో, వర్షాకాలంలో విద్యార్థులు భోజనం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**భద్రతా సమస్యలు:** పాఠశాల ప్రాంగణానికి సరియైన గేటు, భద్రతా సిబ్బంది లేకపోవడంతో పిల్లల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది.

**కలెక్టర్‌కు వినతిపత్రం అందజేతకు నిర్ణయం:**

ఈ తీవ్ర సమస్యలను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి అదనపు తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, గేటు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, అనుజ్ఞా రెడ్డి, కవిత యాదవ్, ఖలీల్, దాసరాజు ప్రవీణ్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘంపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆగ్రహం

- వనపర్తిలో 35 వేలకుపైగా ఓట్లు తొలగించారంటూ ఆరోపణ
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ రాజీనామాకు డిమాండ్
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్షాల తీవ్ర ఆగ్రహం దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపు




**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి):** ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారంటూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో ఉన్న సుమారు 2.75 లక్షల మంది ఓటర్లలో దాదాపు 35 వేలకుపైగా ఓట్లను అక్రమంగా తొలగించారని, మరికొందరికి నోటీసులు జారీ చేసి వేధిస్తున్నారని మేఘారెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని అఖిలపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అఖిలపక్షం డిమాండ్లు - దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపు:**

**ఓటు హక్కు పరిరక్షణ:** అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించవద్దని, తొలగించిన ఓట్లు, మార్పుల వివరాలను రాజకీయ పార్టీలకు, ప్రజలకు వెంటనే బహిర్గతం చేయాలని కోరారు.

**బాధ్యులపై చర్యలు:** అర్హుల ఓట్లు తొలగించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లోపాలను సవరించి బాధితులకు తిరిగి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

**దేశవ్యాప్త ఆందోళన:** ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని, అవసరమైతే ఢిల్లీలోనూ భారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కాగా, సవరణ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోయిన అర్హులు, కొత్తగా ఓటు హక్కు పొందే యువతను గుర్తించి తిరిగి జాబితాలో చేర్చేలా ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రహీం, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీస్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 3 (జనంసాక్షి);** ఉండవెల్లి మండల కేంద్రంలోని మైనార్టీస్ గురుకుల పాఠశాల, కళాశాల మరియు హాస్టల్‌ను స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ నిర్వహణ, వంటగది పరిశుభ్రత, భోజన మెనూతో పాటు విద్యార్థుల చదువు, పరీక్షల తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎలిజబెత్ సుహాసిని, హాస్టల్ వార్డెన్, పాఠశాల సిబ్బంది మరియు డాక్టర్ కె. శంకరయ్య పాల్గొన్నారు.

## సింగోటం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 3 (జనంసాక్షి):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి శారదారెడ్డి, కుమారుడు నవనీత్‌రెడ్డిలతో కలిసి సింగోటం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు, స్వామివారి మూలవిరాట్టుతో పాటు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఉప్పునుంతలను కరువు మండలంగా ప్రకటించాలి

### ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారం అందించాలి



**ఉప్పునుంతల (జనంసాక్షి):** వర్షాభావ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో ఆశించిన స్థాయిలో నీరు చేరకపోవడం, కేఎల్ఐ కాలువలకు సక్రమంగా నీరు రాకపోవడంతో ఉప్పునుంతల మండలంలో ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు పేర్కొన్నారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఉప్పునుంతల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మండలంలోని ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన కోరారు. అలాగే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పంట నష్టపరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పంటల తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన: శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి



**అమర్‌చింత, అక్టోబర్ 3 (జనంసాక్షి):** అమర్‌చింత మండలం చంద్రనాయక్ తాండలో నిర్వహించిన అవగాహన సదస్సులో కేవీకే మదనపురం ప్రధాన శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మిర్చి, ప్రత్తి పంటలను ఆశించే తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.

రైతులు కేవలం రసాయనిక పురుగుమందులపై ఆధారపడకుండా జిగురు అట్టలు, లింగాకర్షణ బుట్టలు, జీవ సంబంధిత కషాయాలు వాడాలని సూచించారు. వీటి ద్వారా పురుగుల ఉనికిని ముందుగానే గుర్తించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతులకు వేప నూనె, లింగాకర్షణ బుట్టలు పంపిణీ చేశారు. అలాగే యాసంగిలో సాగుచేసే ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**వనపర్తి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** వనపర్తి రామ్‌నగర్ కాలనీలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మండ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని బీజేపీ నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అనుజ్ఞా రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించి, విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని మధు, కవిత యాదవ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

### తహశీల్దార్ బి. సుగుణ




**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 3 (జనంసాక్షి):** రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2023లోపు డిగ్రీ పట్టా పొందిన అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ బి. సుగుణ సూచించారు. శనివారం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు నకలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు సంబంధిత పత్రాలపై గెజిటెడ్ అధికారి సంతకం చేయించి సమర్పించాలని సూచించారు. అర్హులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో మండల తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తహశీల్దార్ బి. సుగుణ తెలిపారు.

## మహంకాళి విష్ణుకు ఘన నివాళులు అర్పించిన కేశం నాగరాజు గౌడ్



**అమరచింత, అక్టోబర్ 3 (జనంసాక్షి):**
అమరచింత మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు అకాల మరణం పట్ల టీజీ టూపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, మంత్రి డాక్టర్ శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమరచింతలో నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని విష్ణు పార్థివ దేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి విష్ణు చేసిన సేవలు అనితరసాధ్యమని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవికాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థి సంబు స్వప్నిల్‌కు ఘన సన్మానం



**వనపర్తి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి నార్కట్పల్లి కామినేని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందిన సంబు స్వప్నిల్‌ను వనపర్తి సాహితీ కళా వేదిక ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. అత్యంత పవిత్రమైన వైద్య వృత్తిలో రాబోయే యువ వైద్యులు పేదలకు సేవలు అందించాలని సూచించారు. శాలువా, జ్ఞాపికతో స్వప్నిల్‌ను సత్కరించిన ఈ కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు నారాయణ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

- కేసు నమోదు చేసిన ఎస్సై రజిత



**రేవల్లి, అక్టోబర్ 03 (జనంసాక్షి):** అక్రమ ఇసుక రవాణాపై రేవల్లి పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. రేవల్లి మండలంలోని బండరావిపాకుల గ్రామానికి చెందిన నిరంజన్ అనే వ్యక్తి శనివారం సాయంత్రం ఎలాంటి అనుమతులు లేకుండా ఏపీ 21 బీబీ 1333 నెంబర్ గల ట్రాక్టర్ లో ఇసుక లోడుతో బండరావిపాకుల శివారు నుండి కెనాల్ వెంబడి బండరావిపాకుల గ్రామానికి వెళ్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై రేవల్లి మండల ఎస్సై రజిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## పశువుల ఆరోగ్యంపై పాడి రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ ప్రవీణ్ కుమార్





**ఉప్పునుంతల, (జనంసాక్షి):** మండల పరిధి లోని జప్తి సదగోడు గ్రామంలో శనివారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాడి రైతులకు పశువుల ఆరోగ్యం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. వీబీజీ రామ్‌జీ పథకంలో భాగంగా పశువుల షెడ్లు, గొర్రెలు–మేకల షెడ్లు, కోళ్ల షెడ్లు, అజోలా పిట్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తక్కువ వడ్డీ రేటుతో పాడి పశువుల పెంపకం, పశు గ్రాసం, దాణా కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చని డాక్టర్ ప్రవీణ్ కుమార్ వివరించారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు.

శిబిరంలో పశువుల గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెలువమ్మ, వార్డు సభ్యులు, గోపాల మిత్ర సూపర్‌వైజర్ మురళీధర్‌రెడ్డి, గోపాల మిత్రులు అంజయ్య, శ్రీనివాసులు, తిరుపతయ్యతో పాటు గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు దవఖానకు గర్భిణీల తాకిడి

అందుబాటులో ఉంటూ, సిజేరియన్ల కంటే సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరగడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇక్కడ వైద్య వసతులు ఉండటంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రోగులు భారీగా తరలివస్తున్నారు. 'అమ్మ ఒడి' వాహనాల ద్వారా గర్భిణులను సురక్షితంగా ఆసుపత్రికి చేరవేస్తుండటం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తోంది. ప్రసవానంతరం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, పౌష్టికాహార కిట్లు కూడా ఇక్కడ ప్రసవాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం.. సమీక్షలో సర్పంచుల గళం!



**బాలానగర్, అక్టోబర్ 3 (జనంసాక్షి):** బాలానగర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ప్రభుత్వ శాఖల పనితీరుపై సమగ్రంగా చర్చించారు.

గ్రామాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు.

సమావేశంలో ఎంపీడీఓ అనిల్ కుమార్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఒక్కో శాఖకు సంబంధించిన అంశాలను సమీక్షిస్తూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని చర్చించారు.

**విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతి**

మండలంలోని పలు గ్రామాల్లో కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న లూస్ లైన్లు, లో–వోల్టేజ్ సమస్యలను సర్పంచులు విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

**పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతపై చర్చ**

పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని సర్పంచులు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచి, విద్యాబోధనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను కోరారు.

**మిషన్ భగీరథపై ప్రత్యేక దృష్టి**

కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని సర్పంచులు సమావేశంలో తెలిపారు.

పైపులైన్ లీకేజీల కారణంగా నీరు వృథా అవుతున్న ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**గ్రామాభివృద్ధిపై సమగ్ర సమీక్ష**

గ్రామాల్లో ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో చర్చించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు–ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

## శనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్దకల్, అక్టోబర్ 3(జనంసాక్షి):** మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో సోమవారం శనగ విత్తనాల పంపిణీ పంట సాగు పై అవగాహన సదస్సుకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేశారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది.ఎనిలోవా ప్రభావం ఉన్న సరైన వర్షాలు లేక రైతులు పండించుకున్న పంట చేతికి రాకపోవడంతో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు నీటిని విడుదల చేయడం జరిగింది రైతులు పంటలు పండించుకోవడానికి మంచి గిట్టుబాటు కట్టడానికి ప్రభుత్వం సహాయశక్తుల కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.రైతులను ఏ పంటలు వేస్తే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఏ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు.రైతుల అభ్యున్నత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,సర్పంచ్ చిట్టెమ్మ,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి,చక్రధర్ రెడ్డి, దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,వ్యవసాయ ఏడిఏ ప్రతాప్, ఏవో రాజశేఖర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం ఓటు: పలుస శంకర్ గౌడ్



**వనపర్తి, అక్టోబర్ 3 (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులకు ఆయన ఫారం–18 దరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికల కంటే భిన్నమైనవని, విద్యావంతుల పాత్ర ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకమని పేర్కొన్నారు. నవంబర్ 2023 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసిన వారందరూ ఓటు నమోదుకు అర్హులని స్పష్టం చేశారు.

**ఓటు నమోదుకు ముఖ్య వివరాలు:**

**తుది గడువు:** అర్హులైన వారు నవంబర్ 6 లోగా ఓటు నమోదు చేసుకోవాలి.

**కావాల్సిన ధ్రువపత్రాలు:** డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ మరియు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో.

**నమోదు విధానం:** ఫారం–18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ మార్గాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

గతంలో నిర్లక్ష్యం వల్ల ఓటు హక్కు కోల్పోయిన వారు ఈసారి తప్పకుండా నమోదు చేసుకోవాలని, ఓటు వేయని వారికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉండదని శంకర్ గౌడ్ వ్యాఖ్యానించారు. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు ఉప్పరి తిరుమలేష్, బండారు శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ వైస్ చైర్మన్ మాజీ ఎంపీపీ**



**అమీన్‌పూర్, అక్టోబర్ 03 (జనంసాక్షి):**
అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్ డిమాండ్ చేశారు. శనివారం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్)ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ మాట్లాడుతూ.. బీరంగూడ పరిధిలోని పలు ప్రధాన కాలనీల్లో అంతర్గత రోడ్లు పూర్తిగా గుంతలమయమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, వర్షాలు పడిన సమయంలో కాలనీలు జలమయమై దోమల బెడదతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళల్లో స్థానికులు, మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలలో తక్షణమే తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను కూడా మెరుగుపరచాలని కోరారు. అనంతరం ఈ సమస్యలపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ సానుకూలంగా స్పందించారు. బీరంగూడ పరిధిలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ పనులు, వీధి దీపాల ఏర్పాటును పూర్తి చేసి కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డిజెఎఫ్ మహాసభలను విజయవంతం చేద్దాం

- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకురి డేవిడ్**



**జడ్చర్ల, అక్టోబర్ 3 (జనంసాక్షి):**
దళిత జర్నలిస్టు ఫోరం 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సత్యమే శ్వాసగా, ప్రజల గొంతుకగా నిలిచి పనిచేస్తున్న దళిత జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకురి డేవిడ్ పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్లలో దళిత జర్నలిస్టు ఫోరం 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకురి డేవిడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు, ఫోరం ప్రతినిధులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంకురి డేవిడ్ మాట్లాడుతూ అక్టోబర్ 7న సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్స్‌లో ఫోరం 11వ రాష్ట్ర మహాసభలు వైభవంగా జరగనున్నాయని, మహాసభలకు దళిత జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, దళిత జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.